

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా








సంపుటి - 06 | సంచిక 82 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 13, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అమరుల కుటుంబాలను ఆదుకోండి !

తెలంగాణ రాష్ట్రం కోసం
అసువులు బాసారు
రాష్ట్రం సిద్ధించడానికి ఏకంగా
ప్రాణ త్యాగాలు చేశారు
నేటికీ అమరుల కుటుంబాలకు ఆసరా
కరువైంది
అమరుల కుటుంబాలలో ఒక్కరికి ప్రభుత్వ
ఉద్యోగం కల్పించాలి
ప్రాణ త్యాగాల విలువలకు ప్రాణం పోయండి
లక్షల కోట్ల ఖర్చులు లక్షసాధకులను
మర్చిపోకండి
పోరాడి ప్రాణాలు ఒడ్డిన కుటుంబాలు పస్తులు
ఉంటున్నారు
అమరవీరుల త్యాగాలకు విలువనివ్వాలి
డాక్టర్ బరిగెల శివ



హైద్రాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసుకున్న విద్యార్థి ఉద్యమకారులు వాళ్ల కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలవాల్సింది పోయి రాష్ట్ర సాధనలో ప్రాణాలను అర్పించారాన్నారు. 1200 మంది ప్రాణ త్యాగాల విలువలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడగా పదేళ్ల రాష్ట్ర తెలంగాణ పరిపాలనలో అమరుల కుటుంబాలను విద్యార్థి ఉద్యమకారులను సన్మానించుకునే కార్యక్రమాలే చేశారు తప్ప ప్రతి కుటుంబానికి ఆసరగా నిలిచి ఆదుకోలేకపోయారన్నారు. ఆర్థిక ఇబ్బందులలో ప్రాణ త్యాగాల కుటుంబాలు కొట్టుమిట్టాడుతుండగా లక్షల కోట్ల రూపాయలు పరిపాలన అభివృద్ధి కోసం అంటూ ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు అమరవీరుల

- మిగతా 3లో..

# రహస్య నివేదికలు రాజీలేని సంపాదన

సెలవుల్లో ఉంటూ దొంగ నివేదికలకు మార్గాలు వేస్తున్నఎమ్మార్వో
ప్రజా దర్బార్ పెట్టి ఎమ్మార్వో ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తుల డిమాండ్
ఉన్నతాధికారులను మేనేజ్ చేస్తున్న ఎమ్మార్వో
శృతిమించుతున్న ఎమ్మార్వో రహస్య ఆగడాలు
కలెక్టర్ ఉప కలెక్టర్ సహకరించాలి పాస్బుక్ ను బ్లాక్ లో పెట్టాలి
ఉన్నతాధికారుల పేర్లు చెబుతూ భయపెడుతున్న ఎమ్మార్వో ఆర్ఐ
ఏం చేసైనా దొంగ పనిని దొరపనిగా తీర్చిదిద్దాల్సిందేనా
పాసుబుక్కుపై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన జై భీమ్ పత్రిక

వివరాలు 3లో





# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

**న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు**
**రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు**
**అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష**
**మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన**

హైదరాబాద్,ఫిబ్రవరి12(జై భీమ్ న్యూస్):

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో



జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# గాంధీ ఆస్పత్రికి రోడ్డు ప్రమాద మృతుల బాడీలు

హైదరాబాద్,ఫిబ్రవరి12(జై భీమ్ న్యూస్) :

ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు యాత్రికులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. వీరి మృతదేహాలను రెండు అంబులెన్సుల్లో జబల్‌పూర్ నుంచి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పోలీసులు, డీఎంహెచ్‌వో, రెవెన్యూ అధికారుల సమక్షంలో మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మల్లారెడ్డి, సంతోష్, శశికాంత్, రవి, రాజు మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి నాచారం నుంచి వచ్చిన వారి కుటుంబసభ్యులకు అప్పగించగా.. బ్యాంక్ మేనేజర్ టీవీ ప్రసాద్ మృతదేహాన్ని తార్నాకలోని గోకుల్‌నగర్‌లో ఉండే ఆయన కుటుంబసభ్యులకు అప్పగించారు.


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## ప్రసార మధ్యమంగా రేడియో సేవలు

ప్రపంచ రేడియో దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న నిర్వహించ బడుతుంది. రేడియో మాధ్యమ ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1946, ఫిబ్రవరి 13న ఐక్యరాజ్యసమితి రేడియో ప్రారంభించబడింది కాబట్టి, ఆ సందర్భంగా ప్రతిఏటా ఫిబ్రవరి 13న ఈ దినోత్సవం జరుపుకునేలా జనరల్ కాన్ఫరెన్స్ 36వ సెషన్‌లో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ప్రకటించాలని బోర్డు యునెస్కోకు సిఫారసు చేసింది. ప్రపంచ రేడియో దినోత్సవాన్ని 2011 నవంబరులో యునెస్కోలోని అన్ని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ప్రకటించాయి. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్థరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %ూూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం పిట్స్‌బర్గ్‌లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచములోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.

## వలసదారుల అణచివేత తగదు



వాటికన్: అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగా పంపించి వేయడమనేది వారి గౌరవాన్ని తగ్గించినట్టే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌లకు లేఖ రాసిన పోప్.. వలసదారుల అణచివేతకు ట్రంప్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొన్నారు. నేరస్థుల నుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అయితే, తీవ్ర పేదరికం, హింస, అభద్రత, దాడులు, వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటి వచ్చే వారిని మాత్రం స్వాగతించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాల మేరకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అయితే, అమెరికాలో కొనసాగుతున్న ఆపరేషన్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు చెప్పిన పోప్.. అది సరైన ఫలితం ఇవ్వదన్నారు. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 8వేల మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా.. మరికొందరు జైళ్లలో, ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది.

# సుస్థిర వ్యవసాయానికి కృత్రిమమేధ

ప్రపంచ జనాభా రానున్న 25 సంవత్సరాల్లో 20 శాతానికి పైగా పెరగనుంది. అనగా 2050 నాటికి ప్రపంచ జనాభా సుమారుగా 9.7 బిలియన్ల వరకు పెరుగుతుందని అంచనా. జనాభాకు సరిపడా ఆహార భద్రత కల్పించడం అత్యవసరం. పెరుగుతున్న జనాభా అనేక సమస్యలకు దారి తీస్తుంది, ముఖ్యంగా పట్టణీకరణ అధికమై, సహజ వనరులు తగ్గనున్నాయి. దీనికి తోడు వాతావరణంలో మార్పులు పంటల దిగుబడులు తగ్గుదలకు కారణమవుతున్నాయి. అంతేకాకుండా, ప్రపంచంలో పట్టణీకరణ పెరిగి, పట్టణాలకు ప్రజల వలస పెరిగింది. 2007వ సంవత్సరం నుంచి ప్రజల నివాసం గ్రామాల్లో కంటే పట్టణాల్లో నివసించడం అధికమైంది. 2050 నాటికి దాదాపుగా 68 శాతం ప్రపంచ జనాభా పట్టణాల్లో నివసించబోతున్నారు. ఈ విధంగా ప్రజలు పట్టణాలకు వలస వెళ్లడం వల్ల వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకొనే వారి సంఖ్య తగ్గనుంది. మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన మొదటి దశాబ్దంలో సుమారు 70 శాతం దేశ జనాభా వ్యవసాయాన్ని జీవన వృత్తిగా కొనసాగించే వారు తరువాతి దశాబ్దాల్లో వ్యసాయాన్ని వృత్తిగా ఎంచుకునే వారి సంఖ్య 2020 నాటికి 51. 8 శాతానికి తగ్గింది. జాతీయ నమూనా సర్వే కార్యాలయం-కాలానుగుణ కార్మికశక్తి సర్వే ప్రకారం 2023- 24 సంవత్సరంలో ఈ సంఖ్య 46.1 శాతానికి చేరింది. రాబోయే దశాబ్దాల్లో పంటలు పండించే వారి సంఖ్య మరింత తగ్గనుంది. మారుతున్న సమాజానికి, పెరుగుతున్న జనాభా అవసరాలకు తగు ఆహార భద్రత కల్పించుటకు ఉన్నా వనరులను సమర్ధవంతగా వినియోగించుకొవాలి. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేసి సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగాలి. వ్యవసాయ రంగంలో క్లిష్టత, వైవిధ్యత పెరగడం వల్ల అనునిత్యం నవీనీకరణకు కృషి చెయ్యాలి. నిరంతరం మారుతున్న వాతావరణ మార్పులకు, మారుతున్న పురుగుల, తెగుళ్లకు, పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయాన్ని నవీకరించాలి. అయితే వ్యవసాయ రంగం విశాలమైనది, దాని నవీకరించడానికి వ్యవసాయ రంగంలోని అనేక శాఖలు, విభాగాలు, పనిముట్లు, యంత్రాలు, వ్యవసాయ పద్ధతులు, సస్యరక్షణ విధానాలు, వాతావరణం, నూతన వంగడాలు లాంటి అనేక అంశాలను అనుసంధానం చెయ్యాలి. అంతేకాకుండా, మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్న ఉత్పాదకత ఆశించిన రీతిలో లభించడం లేదు. ఈ తరుణంలో, ఉత్పాదకతను పెంచాలంటే వున్న అన్ని రకాల వనరులను సమర్ధవంతగా వినియోగించుకోవాలి. అందులోను సాంకేతిక వనరులను విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలి. వ్యవసాయరంగంలోని బహుళ అంశాలను పునర్నిర్మిచడానికి కృత్రిమ మేధస్సు చాలా విధాలుగా తోడ్పడుతుంది. కృత్రిమ మేధస్సు మనుషుల మాదిరిగా తన తెలివితేటలను రకరకాల పనులకు వాడుకోగలదు. కృత్రిమ మేధస్సు స్వయంచాలక కార్యకలాపాలైన మాటలను గుర్తించడం, భాషను అర్థం చేసుకోగలడం, అనువాదించడం, చిత్రాలను విశ్లేషించడం, నిర్ణయాలు తీసుకోవడం, అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం లాంటి మనిషి ఆలోచించి చేసే పనులను కృత్రిమ మేధస్సు యంత్రాల సహాయంతో ప్రదర్శించగలదు. అదే విధంగా, వ్యవసాయ రంగంలో నేలల ఆరోగ్యం, సాటిలైట్ చిత్రాలను, పంటల దిగుబడి, ఉత్పత్తి, వినియాగం, నాణ్యత పరిమాణాలు, భూముల రికార్డులు, పురుగులు తెగుళ్ల అంచనా, నిర్వహణ, మార్కెట్ వివరాలు, పంటల ధరలు, ఎగుమతి , దిగుమతులు ధరలు పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వెదజల్లడానికి వీటి దుర్వినియోగాన్ని తగ్గించడానికి, సరైన రీతిలో నీటి పారుదలకు, స్వయం చాలక తెగుళ్ల నిఘా, వ్యవసాయ రంగంలోని పరిశోధన అభివృద్ధి లాంటి అనేక వ్యవసాయ సంబంధిత చారిత్రాత్మక, కాలానుగుణ సమాచారాన్ని కృత్రిమ మేధలోనే సహజ భాషా ప్రాసెసింగ్, యంత్ర అభ్యాసం, ఆర్టిఫిషల్ న్యూరల్ నెట్‌వర్క్, ఫేజ్ సిస్టం, వర్చువల్ రియాలిటీ, అగుమెంటి వేరియాలిటీ, లోతైన అభ్యాసం, ఇమేజ్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ అప్ థింకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కృత్రిమ మేధలోని సాంకేతికా విభాగాల ద్వారా సమగ్రంగా విశ్లేషించి నిర్వహించగలదు. అగ్రిఫుడ్ రంగంలో కృత్రిమ మేధ నూతన ఆవిష్కరణల లెక్కలు చూసినట్లైతే చారిత్రాత్మకంగా అమెరికా ముందంజలో ఉండగా, గడిచిన కొద్ది కాలంలో అగ్రిఫుడ్ రంగంలో పరిశోధన, అభివృద్ధిలో అత్యధిక అగ్రిఫుడ్ పేటెంట్లు ఆసియాలోని చైనా, జపాన్, భారతదేశం ముందజలో ఉన్నాయి. గడిచిన 20 సంవత్సరాల్లో అగ్రిఫుడ్ రంగంలో సుమారుగా 3.5 మిలియన్ల పేటెంట్ కుటుంబాల నూతన ఆవిష్కరణలు ప్రచురించబడ్డాయి. అగ్రిఫుడ్ రంగంలో, పురుగులు, తెగుళ్ల నిర్వహణ శాఖలో అత్యధిక పేటెంట్లు ప్రచురించబడ్డాయి (%ఔఖూ, 2024). వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధను రైతులకు చేరవేడంలో ప్రభుత్వ, ప్రైవేట్, అగ్రిస్టార్ అప్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్రను పోషించనున్నాయి. మన దేశంలో అగ్రిస్టార్ అప్లు అయినా ఐబినో, ఫసల్, ఇంటెల్ ల్యాబ్, క్రాపఇన్, భారత్ అగ్రి, మారుతీ డ్రోన్స్ మొదలైన స్టార్ట్ అప్లు కృత్రిమ మేధను ఉపయోగించి రైతులకు డిజిటల్ సేవలు అందిస్తున్నాయి. అంతేకాకుండా, దేశ వ్యాప్తంగా వ్యవసాయానికి సంబంధించిన కృత్రిమ మేధ సేవలను వ్యవసాయానికి సంబంధించిన ప్రతి జాతీయ స్థాయి సంస్థలు, కేంద్రాలు అనేక అప్లికేషన్స్, పోర్టల్స్, వెబ్‌పేజెస్, డెసిజన్ సపోర్ట్ సిస్టం, ఎక్స్‌ఫర్ట్ సిస్టంలను రూపొందించి రైతులకు పంటల నిర్వహణ, నెలల ముఖచిత్రలను, పురుగులు, తెగుళ్ల నివారణ లాంటి వివిధ రకాల అంశాలపై కృత్రిమ మేధ సహాయంతో రైతులకు తోడ్పడుతున్నాయి. కానీ వాటిని రైతులకు విస్తృత స్థాయిలో అందించడంలో విఫలమైవుతున్నాయి. అయితే పూర్తి స్థాయిలో కృత్రిమ మేధ ఫలితాలు రైతులకు చేరాలంటే ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. నాల్గవ పారిశ్రామిక విప్లవంలోని సాంకేతిక పురోగతిని వ్యవసాయ రంగానికి అనుసంధానం చెయ్యడానికా ప్రపంచ ఆర్థిక వేదిక వ్యవసాయ రంగంలోని ఆవిష్కరణకు కృత్రిమమేధ అనే అంకురార్పణను ప్రారంభించింది. ఇందులో భాగంగా, ప్రపంచ ఆర్థిక వేదిక, తెలంగాణ ప్రభుత్వం, బిల్- మెలిండా గట్స్, డిజిటట్ గ్రీన్లు కలిసి ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో 'సాగు -బాగు' అనే కార్యక్రమాన్ని పైలట్ -ప్రాజెక్ట్‌గా ప్రారంభించి వ్యవసాయ రంగానికి కృత్రిమ మేధ వినియోగించి మొదటి దశలో గణనీయమైన లాభాలను ఖమ్మ జిల్లాలోని సన్నకారు రైతులకు అందించారు. సాగు-బాగు కార్యక్రమంలో నాల్గవ వ్యవసాయ సంబంధిత విషయాలైన తెలివైన పంటల ప్రణాళిక, తెలివైన వ్యవసాయం, వ్యవసాయ క్షేత్రం నుంచి భోజన పల్లెం వరకు, డాటా ఆధారిత వ్యవసాయం లాంటి అంశాలను కృత్రిమ మేధ ద్వారా సమగ్రంగా అనుసంధానం చేసి రైతులకు సుస్థిరాభివృద్ధి వైపునకు నడపడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించారు. మన దేశంలో డిజిటల్ విప్లవాన్నీ వ్యవసాయానికి జోడించడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చల్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్స్‌తో కూడిన గ్రామ చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వబోతున్నారు. వ్యవసాయ నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా రిమోట్ సెన్సింగ్ సహాయంతో పంటలు, నెలలు, వాతావరణం, నీటి వనరుల సమాచారాన్ని అనుసంధానం చేసి జియోస్పెషల్ వ్యవస్థను ఏర్పరచనున్నారు. దేశ వ్యాప్తంగా నేలల ముఖ చిత్రపటాన్ని నిర్మించనున్నారు. అంతేకాకుండా డిజిటల్ సాధారణపంట అంచనా సర్వే ద్వారా దేశంలోని వ్యవసాయ ఉత్పత్తులను కచ్చితంగా అంచనా వెయ్యబోతున్నారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ వల్ల దేశ వ్యవసాయ రంగంలో గొప్పమార్పు రాబోతున్నది. దేశ వ్యవసాయాన్ని నాల్గవ పారిశ్రామిక విప్లవంలో భాగస్వామ్యం చేయాలంటే కృత్రిమ మేధ సమర్థవంతంగా ఉపయోగించాలి. కృత్రిమ మేధకు డేటా అనేది ఇంధనం లాంటిది. ఈ బృహత్తర డేటాను సమర్థవంతంగా నిర్వహించడం పెద్ద సమస్య. ఈ సమస్యను అధిగమించాలంటే తగు శ్రామిక శక్తిని కేటాయించి శిక్షణ ఇవ్వాలి. అంతేకాకుండా ఇంటర్‌నెట్ నిరంతరం తక్కువ ఖర్చుతో దేశంలో ప్రతి మారుమూల గ్రామానికి సేవలు చేకూర్చాలి. నూతన ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి చేరే విధంగా కృషి చేసి, రైతులకు సరైన శిక్షణ ఇవ్వాలి. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు ముందకు వచ్చి 'సాగుబాగు' లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టినట్లయితే రైతులకు లాభాలు చేకూర్చి వ్యవసాయ రంగంలో సుస్థిరాభివృద్ధి సాధించవచ్చు.

# కేయూ నూతన ప్రిన్సిపల్‌గా ఆచార్య మనోహర్







**ప్రిన్సిపాల్ కార్యాలయ పరిపాలనకు కృషి చేస్తా**
**యూనివర్సిటీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య తాళ్ళపల్లి మనోహర్**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపల్ గా నూతనంగా ఎన్నికైన సోషల్ సైన్స్ డీన్ చరిత్ర విభాగ సీనియర్ ఆచార్యులు తాళ్లపల్లి మనోహర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గత ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ లాల్ ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్ కి భాద్యతలు అప్పగించారు. భాధ్యతలు స్వీకరించిన ఆచార్య మనోహర్ కు కాకతీయ విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలు ఘనంగా స్వాగతిస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రధానంగా ఆచార్య అధ్యాపకులు ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు అన్ని వర్గాలకు చెందిన వారు మొదటి రోజు ప్రిన్సిపాల్ కార్యాలయం చుట్టూ గుంపులుగా చేరి ఆచార్య మనోహర్ పై వాళ్లకున్న అభిమానాన్ని వెల్లబుచ్చారు. గతంలో పలు పదవులను అధిరోహించిన ఆచార్య మనోహర్ కు ప్రిన్సిపాల్ పరిపాలనపై అత్యంత అనుభావం కలదని సహజసిద్ధమైన పరిపాలన చేయడంలో తన ప్రత్యేకతను నిరూపించగలరని విశ్వవిద్యాలయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. తనపై విశ్వాసంతో, నమ్మకముతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కళాశాల ప్రిన్సిపల్ గా నియమించిన వీసి ఆచార్య ప్రతాపరెడ్డికి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు నూతనంగా నిమకమైన ఆచార్య టి.మనోహర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అమరవీరుల కుటుంబాలను ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి

త్యాగాల కోసం అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడానికి చేసిన ఖర్చుల లెక్కలేంతో తెలంగాణ ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రాణ త్యాగాల విలువలకు తగిన గౌరవం ఇవ్వకుండా నామమాత్రపు గుర్తింపు లతో కాలం గడపడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.అమరవీరుల స్తూపాలను స్మరించుకుంటూ డిసెంబర్ 3ను అమరవీరుల ఉద్యమ దినముగా ఆచరిస్తున్న ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని మర్చిపోయిందన్నారు.పదేండ్ల కాలంలో ప్రభుత్వ పరిపాలన అభివృద్ధి చుట్టూ తిరిగిందనే భ్రమలో బ్రతికిన నాయకులందరూ నేటికీ అమరుల కుటుంబాలను మరిచిపోయారన్నారు.త్యాగాలు ఒకరివి పదవులు మరొకరివా అంటూ తెలంగాణ మేధావి సమాజం అనేక సందర్భాలలో సభలపై గల మెత్తిన దాఖలాలు కోకొల్లలు కలవన్నారు. రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన అమరుల త్యాగాలే నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించాయని స్పష్టం చేశారు. ఉన్నతమైన విద్యను అభ్యసించిన విద్యార్థి ఉద్యమకారులు ఎండలో మండిన పిట్టల్ల చనిపోతుంటే అట్టి కుటుంబాల గుండె కోతకు దిక్కెవరన్నారు. అమరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని స్థానిక నాయకుల నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి నాయకుల వరకు హామీలు ఇవ్వడమే సరిపోయింది తప్ప ప్రత్యక్షంగా కుటుంబాలకు అండగా నిలిచింది స్వల్పమేనన్నారు.జీవితాలు చాలించిన అమరుల కుటుంబాలను నేటికీ చిన్న చూపు చూస్తుండడం ఎంతో విచారకరమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు కొదవలేదని పోరాటాలు చేయడం తెలంగాణ ప్రజలు హక్కుగా పెట్టుకున్నారని అలాంటి వాటిని కాలరాసే విధంగా ప్రభుత్వాలు చట్టాలను ఏర్పరిచారని తద్వారా అమరుల కుటుంబాలకు నేటికీ తగిన సహాయం దొరకలేదన్నారు. ఉద్యమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలకు కావలసిన సదుపాయాలను ఆర్థిక వనరులను అందించడంతోపాటు నామమాత్రంగా కాకుండా శక్తివంచన లేకుండా సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.బీసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరులకు అండగా నిలవాలన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోగా ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందిస్తామని మోసం చేసిన సంఘటనలు అనేకం కలమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారడం ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలుపబడి చివరి దశను అధిగమించగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన విద్యార్థి ఉద్యమ ఉద్యోగ నిరుద్యోగులను ప్రభుత్వం వెలకట్టలేని విధంగా గౌరవించాలన్నారు.ప్రాణ త్యాగాలు లెక్కలను తగ్గించు చూపడంలో ఎవరికి మేలు జరుగుతుందో తెలియదు కానీ ప్రభుత్వాలు పలుచనవడం ఖాయం అన్నారు.రైతుల ప్రాణ త్యాగాలు,ఉద్యమకారుల ప్రాణ త్యాగాలు తెలంగాణ రాష్ట్రంలో ముందు వరుసలో ఘనంగా కీర్తించబడాల్సి ఉండగా చివరి దశకు చేరిపోయి మరుగున పడుతున్నాయన్నారు. పరిపాలన అంశాలు ప్రభుత్వాలను ప్రభావితం చేస్తుండగా త్యాగాల విలువలకు విలువివ్వకుండా వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తున్నాయని మనోవేదన చెందారు.ఉద్యమకారుల త్యాగాలకు రాజకీయ వ్యవస్థకు చాలా వ్యత్యాసం ఉందని దానివల్ల ఉద్యమకారులు ఉద్యమకారులుగానే మిగిలిపోగా నిరుద్యోగులు ప్రాణ త్యాగాలు చేసుకోగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ప్రాణ త్యాగాలు చేసుకున్న కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ బయటకు రాలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయన్నారు. ఉద్యమాల గౌరవం పోరాటాల త్యాగం తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తికి ఆదర్శంగా నిలుస్తుండగా మనకు మనమే సాటిలాగా గొప్పగా కీర్తించబడే విధంగా అమరుల త్యాగాలను అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని స్పష్టంచేశారు. ప్రత్యక్ష ఎన్నికలు ఆసన్నమవుతున్న ప్రతిసారి ప్రభుత్వాల ముందు అమరవీరుల ప్రస్థానం అన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుండడం గమనించాల్సిన విషయం అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఎవరికి మోసం చేయకుండా పరిపాలించడం ప్రాణ త్యాగాలకు అమరుల కుటుంబాలకు ఇచ్చే విలువను బట్టి ఆధారపడి ఉంటుందని తెలిపారు.

# రహస్య నివేదికలు రాజీలేని సంపాదన

**సెలవుల్లో ఉంటూ దొంగ నివేదికలకు మార్గాలు వేస్తున్నఎమ్మార్వో**

**ప్రజా దర్బార్ పెట్టి ఎమ్మార్వో ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తుల డిమాండ్**

**ఉన్నతాధికారులను మేనేజ్ చేస్తున్న ఎమ్మార్వో**

**శృతిమించుతున్న ఎమ్మార్వో రహస్య ఆగడాలు**

**కలెక్టర్ ఉప కలెక్టర్ సహకరించాలి పాస్బుక్ ను బ్లాక్ లో పెట్టాలి**


**ఉన్నతాధికారుల పేర్లు చెబుతూ భయపెడుతున్న ఎమ్మార్వో ఆర్ఐ**

**ఏం చేసైనా దొంగ పనిని దొరపనిగా తీర్చిదిద్దాల్సిందేనా**

**పాసుబుక్కుపై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన జై భీమ్ పత్రిక**

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత విలువలతో సామాన్య ప్రజలకు మేలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటాలాడుతున్నారని తెలుపడానికి నిదర్శనంగా హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండలంలో శ్రీరాముల పల్లి గ్రామం సామాన్య ప్రజలు ఎమ్మార్వో సురేష్ కుమార్ బాధితులుగా మారిపోయి అనారోగ్య పాలిన పడే ఆస్కారం ఉంది. వివరాల్లోనికి వెళ్తే ఎమ్మార్వో సురేష్ కుమార్ అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిహెచ్ శ్రీనివాస్ కు విచారణ లేకుండా తప్పుడు పాస్ పుస్తకాన్ని జారీ చేయడమే కాకుండా పేద ప్రజలపై అరాచకాలు సృష్టిస్తూ ఎమ్మార్వో అనే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల జీవితాలను చిందరవందర చేస్తున్నాడు. గ్రామస్తులంతా వాళ్లకు ఎమ్మార్వో చేసిన అన్యాయాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వివరించి లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇవ్వగా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణకు రావలసిన ఆర్డిఓ ఏసీ హాల్లో కూర్చుని పనికిరాని నివేదిక సిద్ధపాటు కొరకు ఎమ్మార్వోకి డైరెక్షన్ చేయగా సెలవులో ఉన్నానంటూ ఎమ్మార్వో కార్యాలయానికి రాకుండా సదరు ఎమ్మార్వో సురేష్ కుమార్ ఆర్ఐ శ్రీనివాస్ చే రహస్య నివేదికను తప్పుడు పాస్ పుస్తకానికి సహకరించే విధంగా సిద్ధపరచమని తెలపడంతో సదరు ఆర్ఐ గ్రామపంచాయతీ కార్యాలయంలో కూర్చుని గ్రామప్రజలకు సంబంధం లేకుండా బాధితులకు సంబంధం లేకుండా తప్పుడు నివేదిక సిద్ధపరచుకొని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన బాధితులను చిత్రహింసలు పెట్టే విధంగా మరో తప్పుడు నివేదికను తయారు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించగా ఉన్నతాధికారులు నాకు ఇలాగే చేయమన్నారని చెబుతూ తప్పించుకున్నారు. మొత్తంగా జరుగుతున్నా సంఘటన పట్ల ఎమ్మార్వోను దోషిగా నిలబెట్టి శిక్షించాల్సిన అధికారులు చర్యలు తీసుకోకపోగా వినతి పత్రాన్ని విచారణ నిమిత్తం అదే కార్యాలయానికి విచారణ హక్కులు కల్పించడంతో దొంగ పాస్ పుస్తకం కాస్త దొర పాస్ పుస్తకంగా మారిపోయి పేద కుటుంబాలను జీవచ్ఛవంలా చేసేవిధంగా భారీ కుట్రలు జరుగుతున్నాయి. బాధిత కుటుంబాలన్నీ చిలువేరు శ్రీనివాస్ కు ఎమ్మార్వో మంజూరు చేసిన పాస్ పుస్తక ఆధారాలపై పోలీస్ ఉన్నత అధికారిచే ప్రజా దర్బార్ నిర్వహించి నకిలీ ఆధారాలని బయటకు తీసి ఎమ్మార్వో ను అతనికి సహకరించిన వ్యక్తులను కఠినంగా చూసించాలని వేడుకుంటున్నారు. నేడు పోలీస్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇస్తున్నట్లు తెలియజేశారు. అసాంఘిక శక్తుల నుండి రక్షణ కొరకు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వగా ఎమ్మార్వో సురేష్ కుమార్ అదే అసాంఘిక శక్తులకు సెలవు దినాల్లో కూడా తన పరిజ్ఞానాన్ని ఉపయోగించడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పసిగడుతుందో లేదో తెలియదు కానీ అనేక కుటుంబాలను రోడ్డున పడేసి ఫుట్బాల్ ఆడుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న ఎమ్మార్వో సురేష్ కి దినదినానికి బలం పెరుగుతుంది. అధికార సహకారం పెరుగుతుంది. అసాంఘిక శక్తుల తోడ్పాటు పెరుగుతుంది. వాటన్నిటికీ తోడు ఏం చేసినా పట్టించుకునే నాధుడే లేడనే విధంగా జబర్దస్తీతనం పెరిగిపోతుండడం గమనార్హం.అయ్యా మహాప్రభో పోలీస్



తెలంగాణ ప్రభుత్వం

జిల్లా : హనుమకొండ డివిజన్ : హనుమకొండ
మండలం : కమలా పూర్ గ్రామం : అంబాల

భూమి వివరములు తేదీ : 26-09-2024

| క్ర సం. | సర్వే నెంబర్/[illegible] నెంబర్ | విస్తీర్ణము | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | సంతకం |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | 286/c/2 | 0.0900 | పౌతి /వారసత్వం /అనువంశికము | ఇండ్లు | [illegible] |
| 2 | 287/a/2 | 1.1100 | పౌతి /వారసత్వం /అనువంశికము | ఇండ్లు | [illegible] |
| 3 | 287E/2 | 0.2600 | పౌతి /వారసత్వం /అనువంశికము | ఇండ్లు | [illegible] |
| పూర్తి విస్తీర్ణం | | 2.0600 | | | |

కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇట్టి కేసుపై విచారించి మాకు న్యాయం చేయాలని పేద కుటుంబాలు కన్నీర్ మున్నిరవుతూ బ్రతిమాలుకుంటున్నారు.

**కొసమెరుపు...**

అర్బన్ పరిధిలోని వ్యవసాయేతర భూములకు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా గ్రామపంచాయతీ కార్యాలయం పేరు మీద ఇండ్ల నిర్మాణంలోని భూమికి ఎమ్మార్వో ప్రైవేట్ వ్యక్తికి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా పాస్ పుస్తకం మంజూరు చేసి మంజూరు చేసి ఇండ్ల స్టలాలలోని భూమికి వ్యవసాయ సాగుబడి భూమిగా రైతు భరోసాకు అర్హున్ని చేసి తన నిజాయితీని చాటుకున్నాడు.పాసు పుస్తకంలో మూడు సర్వే నెంబర్లకు గాను ఇండ్ల స్థలాలను పెడుతూ రిజిస్ట్రేషన్ చేసిన స్వభావాన్ని పాస్ పుస్తకంలో చూపకుండా తన తప్పులు బయటపడకుండా చాకచక్యంగా వ్యవహరించాడు.వీటన్నిటికి



| | A | B | C | D | E | F | |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| 27 | | | | | | | |
| 28 | 26 | AMBALA | T21070131806 | KOLUKULA CHAMDRA MOHAN | జ్ఞాన ముత్యం | 7000690531 | BC |
| 29 | 27 | AMBALA | T21070131809 | SAMUDRAALA TAEJASREE | సముద్రాల నారాయణ | 9704914172 | BC |
| 30 | 28 | AMBALA | T21070131810 | NAEDUNOORI SIVAKUMAAR | నేదునూరి కుమారస్వామి | 8520077000 | BC |
| 31 | 29 | AMBALA | T21070131811 | KONARI SAMDHYA | కొనరి సంజీవ రెడ్డి | 9550634183 | Others |
| 32 | 30 | AMBALA | T21070131812 | KAETTAE RAAJYALAKSHMI | లింగమూర్తి | 9989444616 | BC |
| 33 | 31 | AMBALA | T21070131814 | CHILUVAERU POSHAYYA | మంకయ్య | 8688454975 | BC |
| 34 | 32 | AMBALA | T21070131815 | BILLA NAVYA | బిళ్ళ పూర్ణచందర్ | 9912368371 | BC |
| 35 | 33 | AMBALA | T21070131817 | BOMMANI NAAGAESVAR | సత్యనారాయణ | 8500116666 | Others |
| 36 | 34 | AMBALA | T21070131820 | KUMMARI SUNEEL | వెంకటయ్య | 9989500194 | SC |
| 37 | 35 | AMBALA | T21070131822 | KUKKALA DILIP KUMAAR | మల్లయ్య | 9381434903 | BC |
| 38 | 36 | AMBALA | T21070131823 | POTARABOYINA SIRISHA | పోతరబోయిన సురేష్ | 7893477146 | BC |
| 39 | 37 | AMBALA | T21070131824 | GOPAGAANI SURAESH | స్వామి | 8466990882 | BC |
| 40 | 38 | AMBALA | T21070131825 | GAMDRA KOTA SUMA | గండ్రకోట రామరాజు | 9652545644 | BC |
| 41 | 39 | AMBALA | T21070131826 | TAMGAALLAPELLI RAMAESH | లింగయ్య | 9949496052 | BC |
| 42 | 40 | AMBALA | T21070131827 | SEELAM RAAJAEMDAR | కొమురయ్య | 6300571354 | BC |
| 43 | 41 | AMBALA | T21070131828 | SEELAM RAAKAES | కొమురయ్య | 799512[illegible] | BC |
| 44 | 42 | AMBALA | T21070131829 | CHILUVAERU SREENIVAAS | చిలువేరు [illegible] | 9492727175 | BC |
| 45 | [illegible] | AMBALA | [illegible] | CHEKKA BIKSHAPATI | [illegible] | 9951202942 | [illegible] |
| 46 | 44 | AMBALA | T21070131831 | NANNEBOYINA VASAMTA | W/o నన్నేబోయిన చెన్నామల్లు | 9704525499 | BC |
| 47 | 45 | AMBALA | T21070131832 | VAMGA KOMALA | W/O వంగ కుమార్ | 8704000748 | BC |
| 48 | 46 | AMBALA | T21070131833 | BOYINI SAALINI | D/o బోయిని అశోక్ | 9014838097 | BC |
| 49 | 47 | AMBALA | T21070131834 | BOYINI SREEVIDYA | S/o బోయిని అశోక్ | 8886525888 | BC |
| 50 | 48 | AMBALA | T21070131835 | KETTE PADMA | కెట్టె శ్రీనివాస్ | 7842086201 | BC |
| 51 | 49 | AMBALA | T21070131836 | GADDAM DAAMODAR | వైకుంఠం | 9849395730 | BC |
| 52 | 50 | AMBALA | T21070131837 | RAVI SANAABOYINA | సానబోయిన సారయ్య | 9581853322 | BC |
| 53 | 51 | AMBALA | T21070131838 | GAMDRAKOTA LIMGAMOORTI | రాజయ్య | 9848931327 | BC |
| 54 | 52 | AMBALA | T21070131839 | KAETTAE VEMKATAESVARLU | కేత్తె రాజయ్య | 9676838669 | BC |
| 56 | | | | | | | |

సంబంధంచిన ఆధారాలను విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించి తప్పులకు పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించడంతోపాటు తప్పుడు పాస్ పుస్తకం కు మరలా తప్పుడు నివేదికలు సిద్ధపరుస్తున్న అధికారులను అక్రమాస్తుల కేసులో ఏసీబీ అధికారులచే దాడులు చేయించాలని బాధితులు వేడుకుంటున్నారు.

# కేయూ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘాలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ ఆధ్వర్యంలో ఇటీవల నియామకమై బాధ్యతలు చేపట్టిన కాకతీయ విశ్వవిద్యాలయ నూతన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసుల మమత, దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య బానోత్ సురేష్ లాల్ లను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అవకాశం ఉన్న మేరకు కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు మీ వంతు కృషిగా విశ్వవిద్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జాక్ నాయకులు వారిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్, కొడవటిగంటి దయాకర్,గోపి, జూన్సన్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేద్దాం వసుధైక కుటుంబం నిర్మిద్దాం

**అఖిల భారత టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం**



**సత్యసాయి జిల్లా జై భీమ్ న్యూస్ :**

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరికి నెగిటివ్ రక్తం అవసరమై శస్త్ర చికిత్స రక్తం దొరకక గోని మేకల పల్లి నారాయణప్ప ఇబ్బంది పడుతుంటే ఈ విషయం టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దృష్టికి వస్తే టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం ఉపాధ్యక్షులు తిరుమలేష్ ను సంప్రదించి తిరుమలేష్ రక్తదానం చేశారు. ఇప్పటికే దాదాపు 30సార్లు రక్తదానం చేసి బాధితులకు సహకారం అందించారు. తిరుమలేష్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో 4.5కోట్ల మంది తలసీమియా వ్యాధితో బాధపడుతుండగా భారతదేశంలో మూడు కోట్ల యాభై లక్షల మంది తలసీమియా మహమ్మారి తో బాధ పడుతున్నారని ప్రతి 20రోజులకు రక్తం దాతల ద్వారా రక్తం దొరకకపోతే మరణమే శరణ్యమని ప్రతి18సంవత్సరాల నుండి 65సంవత్సరాల ఆరోగ్యవంతులు బ్లడ్ బ్యాంక్ రక్త నిధి కి వెళ్లి స్వచ్ఛ%శీ%దంగా రక్తదానం చేసి కోట్లాది తలసీమియా బాధితులకు ప్రాణదానం చేయవలసిన బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా రక్తనిధి వెళ్లి రక్త దానం చేస్తూ రక్తదానాన్ని వ్యసనంగా మార్చుకోవాలని అన్నారు. కుల మతాలకు వర్గ వర్ణాలకు అతీతంగా అనునిత్యం అత్యవసర సమయాల్లో అఖిల భారత టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం సంఘం దాదాపు 1500మంది రక్త దాతలతో అత్యవసర సమయాల్లో సహకరిస్తున్నారని అన్నారు. దాదాపు 17000 మందికి చైతన్య పరిచి రక్త దానం చేయించారు. ఈ కార్యక్రమంలో హుసేన్, టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం సభ్యులు యాఖూబ్, జహూర్,ఆయుర్వేద వైద్యులు విజయ్ కుమార్, నాయకులు .తదితరులు పాల్గొని రక్తదాతను అభినందించారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్ చైతన్య పరిచి హిందూపురం ప్రభుత్వ వైద్యశాల రక్త నిధిలో రక్తదానం చేయించారు.

# చెరువులో యువతి మృతదేహం

**పరువు హత్యగా అనుమానం**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు శివార్లలోని అనేకల్ తాలూకాలోని హుస్కూర్ చెరువులో ఓ యువతి మునిగిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. యువతి, ఆమె తండ్రి బైక్ పై వెళ్తుండగా బైక్ చెరువులో పడిపోయింది. తండ్రి రామమూర్తి ఈదుకుంటూ బయటికి వచ్చానని తెలిపాడు. అయితే హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన కూతురు సహానా నీటిలో మునిగి చనిపోయిందని చెప్పాడు. రామమూర్తి చెరువులో కొట్టుకుపోతున్న కూతురిని రక్షించక పోవడంతో తండ్రి పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఫిర్యాదు చేయడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఇది పరువు హత్య అని ఆమె ప్రేమికుడు నితిన్ ఆరోపించారు. ప్రస్తుతం హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నితిన్, 21 ఏళ్ల సహానా గత ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. రెండు రోజుల క్రితం కూతురి ప్రేమ విషయం తల్లిదండ్రులకు తెలిసింది. అదేరోజు రాత్రి సహానా తండ్రి తన లవర్ నితిన్‌కి ఫోన్ చేసి ఉదయాన్నే మాట్లాడేందుకు రమ్మని చెప్పాడు. సహానా తండ్రి స్నేహితురాలి ఇంట్లో న్యాయ పంచాయితీ జరిగింది. ఈసారి కూతురిపై రామమూర్తి దాడి చేశాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రేమకు ఒప్పుకోనని ఘాటుగా చెప్పాడు. నితిన్ తల్లి ప్రాధేయపడినా యువతి తండ్రి పెళ్లికి అంగీకరించలేదు. చివరకు రెండు రోజుల సమయం అడిగారు. నిన్న కూతురిని రామమూర్తి బైక్‌పై తీసుకెళ్లి మార్గమధ్యంలో చెరువులోకి తోసేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఫిర్యాదు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యువతి మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదవశాత్తు సరస్సులో పడిందా.. లేక తండ్రి స్వయంగా చెరువులోకి తోసేశారా అనే సందేహం నెలకొంది. నితిన్ తోనే పెళ్లి చేసుకుంటాను అని యువతి నిశ్చయించుకుంది. అయితే చెల్లి కుమారుడికి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమయ్యారు. ఈ విషయమై తండ్రీకూతుళ్ల మధ్య పెద్దఎత్తున గొడవ జరిగినట్లు తెలిసింది.

# అక్రమం ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవణాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపెందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమాయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను పరిశీలించారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆకుల రాజేందర్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదు నాంపల్లిలోని టీఎన్జీవో భవన్ లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పి ఆర్ సి, పెండింగ్ డీఏలు వెంటనే ఇచ్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర సంఘాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టిలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులన్నీ ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఉద్యోగులకు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కేంద్ర సంఘాన్ని కోరారు.

## కేయూ దివ్యాంగ విద్యార్థుల నూతన కమిటీనీ ఎన్నిక



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీలో నూతన దివ్యాంగ విద్యార్థుల కమిటీనీ ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది, నూతన అధ్యక్షుడిగా నిమ్మన గోటి రాములు, జనరల్ సెక్రటరీగా సిహెచ్ గోపి, యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ గా బి రాంబాబు, యూనివర్సిటీ ఇంచార్జ్ బోస్క నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.స్రవంతిలనీ ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ సంజీవ, డాక్టర్ మల్లేష్, రమాదేవి, రవి స్వామి, రజిత, రాజు కుమార్, యాకూబ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి గారు రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించరా?

పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకురాలు పి.అనుష, కేయూ కన్వీనర్ బాలు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరంన్నర కాలం పూర్తికావోస్తున్నప్పటికి నేటికీ రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు తీవ్రంగా ఆక్షేపించారు. బుధవారం కేయూలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా పి.అనూష, బాలు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యరంగాభివృద్ధి పట్ల, విద్యార్థుల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రాథమిక విద్యలో విద్యా హక్కు చట్టానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యూజీసీ ముసాయిదా- 2025ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు గణేష్, యాదగిరి, హరికృష్ణ, గని, రాజశేఖర్, రాజకుమార్, సాయి, నాగరాజు, చందన, సాధన, మానస, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఉత్సాహభరితంగా 2కే రన్

**యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**
**డ్రగ్స్ నిర్మూలనపై టీఎస్ జెయు పోరాటం అభినందనీయం**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ జా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా టీఎస్ జెయు చేస్తున్న కృషిని కొనియాడారు. వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు . మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డు పడతాయన్న విషయం గురించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. దశలవారీగా అన్ని జిల్లాలలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగపురి నాగరాజు, పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రావుల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు, గంగరాజు, లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్, శ్రీహరి నీరుటి శ్రీహరి, భాగ్యరాజు, కోశాధికారి బత్తుల సత్యం, అవినాష్, అడప అశోక్, మోహన్ రావు, మంతెన సురేష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఓపిఓ ల శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను సంపూర్ణంగా చదవాలని చెప్పారు. పిఓ, ఓపీవోలు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఓపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని, ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం - 16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని తెలిపారు. అలాగే స్టాట్యూరీ, నాన్ స్టాట్యూరీ కవర్లు పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిఓలు ఓపీవోలకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించి వారిలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు, పిఓలు, ఓపీఓలు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ జాతీయ మీడియా గోడ క్యాలెండర్ ను ఆవిష్కరణ

**నెల్లికుదుర్ ఎస్సై చిర్ర రమేష్**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**




నెల్లికుదుర్ మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్, జాతీయ మీడియా యొక్క మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్, జాతీయ మీడియా గోడ క్యాలెండర్ ఎస్సై చిర్ర రమేష్ చేతుల మీదులుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం, అంధ విద్యార్థులకు స్టడి మెటీరియల్, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, పేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించడం, క్యాన్సర్ పెషెంట్లకు వీల్ చైర్స్,గోమాతకు ఆహారం అందజేత, వృద్ధులకు, పేదలకు దుస్తుల పంపిణీ, పేదలకు నిత్యావసర సరుకుల అందజేత, తలసేమియా పిల్లల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, పేదలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు సేవా అనేది తమ భాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు వరిపల్లి అశోక్,ముంజంపల్లి వినయ్ కుమార్, వరిపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ నిర్మూలనకు కృషి

**అడిషనల్ డీసీపీ ఎం రవి**



స్పెక్టర్ శ్రీనివాస్,ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్ తో పాటు ఏహెచ్ టి.యు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఎఫ్ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన, వెట్టిచాకిరి నిర్మూలన పై ప్రచారం కొరకు రూపొందించిన గోడపత్రికలను, కరపత్రికలను అడిషనల్ డీసీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ మానవ క్రమ రవణా, వెట్టిచాకిరి అనేది ప్రజల ప్రాథమిక హక్కులను కోల్పోయే విధంగా ఉంటుందని అట్టి వాటిని గుర్తించి వాటి నిర్మూలన కొరకు అందరము కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు సిసిఆర్బి ఏసిపి పి డేవిడ్ రాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న, ఐటీ కోర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్,ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్ తో పాటు ఏహెచ్ టి.యు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం ఉదయం ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ భవన పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివరాత్రి పండుగ వేళ ఐనవోలు దేవాలయంలో బందోబస్త్ వివరాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను అడిగితెలుసుకున్నారు. సీపీ వెంట ఏసీపీ తిరుపతి ఉన్నారు.

## రిజిస్ట్రార్ రామచంద్రంని గజమాలతో సత్కరించిన కళాశాల బృందం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ కాకతీయ యూనివర్సిటీ సెమినార్ హాల్లో ఘనంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రంని గజమాలతో సత్కరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే బిక్షాలు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కే భిక్షాలు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మా అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో కళాశాలను ముందు వరుసలో నిలబెడుతున్నామని, ఇక్కడ విద్యార్థినులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చారని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ ఈ కళాశాల స్థాపించినప్పటి నుండి దినదినాభివృద్ధి చెందుతుందని ఇక ముందు కూడా కళాశాల అభివృద్ధిలో నాయొక్క భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ని గజమాలతో విద్యార్థినిలు అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఎన్. వీణ ,తూర్పాటి వెంకటేష్, సురేందర్ ,సాయి తరుణ్, కిరణ్ ,సాహితీ, వైష్ణవి, స్వప్న శ్రీజ ,రచన, దీప్తి, పివి వైష్ణవి, జోష్ణ, అనూష, కిషన్, శ్వేతా రాణి మరియు కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ ఆర్.వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ వీరు నాయక్, మల్లేశం, జగన్, సంజయ్, సుమన్, లావణ్య, చైతన్య, యాదగిరి ,జ్యోతి ఫిరోజ్, తాజ్ బాబా , రీసెర్చ్ స్కాలర్ రాజ్ కుమార్, సుజాత మమత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బంజారాల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15న నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. మంత్రి ధనసరి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వానం అందించగా, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.



## ఎక్సైజ్ ఎస్సై రమదేవికి వినతి పత్రం అందచేత

**సామజిక కార్తకార్త రాజారావు రాజ్కుమార్**



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

మండలంలో కేంద్రంలో బెల్ట్ షాపులు విచ్చల విడిగా నిర్వహిస్తున్నారని సామజిక కార్తకార్త రాజారావు రాజ్కుమార్ బుధవారం ఖిల వరంగల్ లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమదేవికి వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రంలో అభం శుభం తెలియని నిరుపేద కుటుంబాల బెల్ట్ షాపుల వలన పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది.వాడవాడలా బెట్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోన్నారు.అనేకమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారు.ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.ఇప్పటికైనా ఎస్సై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోని బెల్ట్ దుకాణాలను అరికట్టాలని కోరారు.

## సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డిని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కేతిడీ దీపక్ రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ నెల 9నా కలెక్టర్ ఆఫీసు ఎదురుగా ద్విచక్ర వాహనం ఆక్సిడెంట్ అవగా అటున వెళ్తున వెళ్తున సుబేదారీ సీఐ సత్యనారాయణ రెడ్డి గమనించి వెంటనే 108 వాహనం కాల్ చేసి ఆక్సిడెంట్ అయినా వ్యక్తిని స్వయానా 108 లో ఎక్కించి హాస్పిటల్ కు తరలించడం జరిగింది. వెంటనే వారి ఇంటి సభ్యులకు సమాచారం తెలియపరచడం జరిగింది తదుపరి వారి యోగక్షేమాలు కూడా తెలుసుకున్నారు. ఈ సంఘటనకు వారు రెస్పాన్స్ అయినా విధానాన్ని జిల్లా కాంగ్రెస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కేతిడీ దీపక్ రెడ్డి వారిని అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు సాయి ప్రసన్న, అభినై రెడ్డి, నబీన్ అహ్మద్, అమిత్ కుమార్ పాల్గొన్నారు.

## మొదలైన మినీ సమ్మక్క సారలమ్మ జాతర

**భక్తులకు సకల ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు**
**వన దేవతలను దర్శించుకున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆత్మకూర్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన సమ్మక్క సారలమ్మ వనదేవతలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వచ్చే భక్తులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లను చేయించారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. బుధవారం నుండి వారం రోజులపాటు జరిగే మినీ సమ్మక్క సారల జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాట్లను చేయించారు. మొదటి రోజు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ భక్తులతో పాటు కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ, సౌడలమ్మ లకు విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మినీ మేడారం జాతరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లు చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. దీంతో భక్తులు పిల్లాపాపలతో ఆనందంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు.

## యశస్వి హాస్పటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**





భీమారం రోడ్ లో గల నూతన యశస్వి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యం డాక్టర్స్ లకు అభినందనలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ డిఎస్ రెడ్యా నాయక్. తొలుత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ చైతన్య - పృధ్వి రాజ్ ఎమ్మెల్యే నాగరాజు, రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాగరాజు రాజేందర్ రెడ్డి, డాక్టర్స్ చైతన్య పృథ్వీరాజ్. తదనంతరం హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ చైతన్య - పృధ్విరాజ్ వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు, రాజేందర్ రెడ్డిలకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిపి నాయకులు పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, పింగిళి అశోక్ రెడ్డి, తుపాకుల దశరథం, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం వరుణ్, చల్లా సుమంత్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పల్ మండలం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలోని వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.**

**హైద్రాబాద్ (ఉప్పల్) జై భీమ్ న్యూస్**

ఉప్పల్ మండలం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలోని వెస్లీ కో- ఎడ్యుకేషన్ హైస్కూల్ 1999-2000 బ్యాచ్ ఆదివారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో విద్యార్థులు కలిసి వైభవంగా నిర్వహించారు. 1999-2000 బ్యాచ్ విద్యార్థులు కర్ణాటక రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు, తెలంగాణ రాష్ట్రం వరంగల్, హైదరాబాదు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన కొంత మంది పూర్వవిద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన రామప్ప, ఇమాన్యుల్, సుమిత్ర, పంచరత్నం, గంగాదేవి గురువులను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి, కేకు కటింగ్ చేసి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, మెమో టోన్స్, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని అన్నారు. జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. అనంతరం గురువులతో విద్యార్థులు మెమోటోస్ తీసుకున్నారు. అనంతరం గురువులు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు.





# బంగారం 88,500

న్యూఢిల్లీ : బంగారం ధర భగ్గుమంటోంది. పేద, సామాన్యులు కొనలేని స్థాయికి చేరింది. ఒక్క రోజులోనే రూ.2,430 పెరిగింది. మునుపెన్నడూ లేని స్థాయిలో 10 గ్రాములు అపరంజి రూ.88,000 మార్క్ను దాటేసింది. ట్రంప్ టారిఫ్ యుద్ధ భయాలు, రూపాయి పతనం పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.88,500గా పలికిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గత వారం ముగింపు నాటికి అపరంజి ధర రూ.86,070గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.97,500గా పలికింది. అపరంజి ఒక్క పూటలోనే రూ.2వేల పైగా పెరగడం ఆందోళనకరం. ప్రపంచ మార్కెట్లోనూ స్పాట్గోల్డ్ ఔన్స్ ధర రూ.2,900 డాలర్లను దాటేసింది. ఔన్స్ ధర 3,000కే చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ పరిణమాలు, వరుసగా పడిపోతున్న రూపాయి విలువ బంగారం ధర పెరుగుదలకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్పై 25 శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడంతో బంగారం ధర భగ్గుమంది. ట్రంప్ వాణిజ్య యుద్ధ భయాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారానికి డిమాండ్ను పెంచింది. టారిఫ్లు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న భయాలు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు

రష్యా ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ' వారు (రష్యా, ఉక్రెయిన్లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు, చేసుకోకపోవచ్చు.. ఉక్రెయిన్లు రష్యన్లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్తో 500 మిలియన్ డాలర్ల డీల్తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్ను త్వరలో కీవ్కు పంపనున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చేవారం న్యూనిచ్లో జెలెన్స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్ర్యాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారం లోకి వచ్చిన ట్రంప్ తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ శాంతి చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు కూడా చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల పుతిన్తో తాను ఫోన్లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్ను ప్రతిపాదించగా దీనికి వారు కూడా అంగీకరించారన్నారు. ఈ డీల్లో భాగంగా కీవ్ అధీనం లోని అరుదై న ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.



# దలాల్ స్ట్రీట్కు ట్రంప్ టారిఫ్ సెగ

ముంబయి : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా టారిఫ్ హెచ్చరికలు భారత మార్కెట్లను మరింత ఒత్తిడికి గురి చేశాయి. దీనికి తోడు ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయిపై ఒత్తిడి నేపథ్యంలో సోమవారం బీఎస్ఈ సెన్సెక్స్ 548 పాయింట్లు లేదా 0.70 శాతం క్షీణించి 77,312కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 178 పాయింట్లు లేదా 0.76 శాతం కోల్పోయి 23,382 వద్ద ముగిసింది. దీంతో వరుసగా నాలుగో సెషన్లోనూ దలాల్ స్ట్రీట్ నష్టాలు చవి చూసినట్లయ్యింది. మోడీ సర్కార్ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్, ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు మార్కెట్లలో విశ్వాసాన్ని నింపలేకపోవడం విశేషం. సోమవారం సెషన్లో బ్లూ చిప్ స్టాక్స్ బ్యాంకింగ్, మెటల్, ఆయిల్ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. 'అమెరికా టారిఫ్ ముప్పు ఇన్వెస్టర్లు, మార్కెట్ల సెంటిమెంట్పై ప్రభావం చూపింది. రిస్క్ అసెట్స్లో పెట్టుబడులు పెట్టడం కంటే సురక్షిత పెట్టుబడి మార్గం బంగారంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యం ఇస్తున్నారు' అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ పేర్కొన్నారు. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లు ఆవిరి కావడంతో రూ.418 లక్షల కోట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్టెల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. దేశీయ మార్కెట్లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేండ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఉండటంతో ఎఫ్ఐఐలు తరలిపోతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

# హోమ్ లోన్ తీసుకుంటున్నారా?





మీరు కూడా ఇల్లు కొనడానికి లేదా వస్తువులు కొనడానికి మొదటిసారి గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, మీరు దాని గురించి ప్రతిదీ అర్థం చేసుకోవాలి. మీరు గృహ రుణం తీసుకునే సమయంలో ఎక్కువ కాలం ఈఎంఐలతో కొనసాగకూడదనుకుంటే, గృహ రుణం తీసుకునే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తద్వారా మీరు రుణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు. అధిక ఈఎంఐ భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. గృహ రుణం తీసుకునేటప్పుడు ముందుగా మీ ఈఎంఐ ని లెక్కించండి. లోన్ మొత్తం, వడ్డీ రేటు, లోన్ కాలపరిమితి ఆధారంగా మీరు ముందుగానే ఈఎంఐని అంచనా వేయవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికే మీకు ఈఎంఐ వివరాలను అందిస్తాయి. మీ నెలవారీ వాయిదాలు ఎంత అవుతాయో మీరు సులభంగా తెలుసుకోవచ్చు. ఇది మీ బడ్జెట్కు సరిపోతుందో లేదో నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. రుణంలో ప్రధాన సమస్య వడ్డీ రేటు. ఇది మీ ఈఎంఐ ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి గృహ రుణం తీసుకునే ముందు, వివిధ బ్యాంకుల వడ్డీ రేట్ల గురించి తెలుసుకోండి. అలాగే ఏ బ్యాంకు మీకు తక్కువ వడ్డీ రేటు ఇస్తుందో నిర్ధారించుకోండి. తద్వారా మీ ఈఎంఐ తగ్గుతుంది. రుణ వ్యవధి ఎక్కువైతే ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ వడ్డీ ఎక్కువగా ఉంటుంది. అందుకే మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణ వ్యవధిని ఎంచుకోండి. స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది కానీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలపై ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ మీరు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. గృహ రుణం తీసుకునే ముందు మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను సరిగ్గా అంచనా వేయండి. లోన్ ఈఎంఐ చెల్లించిన తర్వాత కూడా, పొదుపు కోసం మీ దగ్గర తగినంత డబ్బు ఉందని నిర్ధారించుకోండి. అధిక ఖర్చుల కారణంగా ఈఎంఐ లు చెల్లించడం కష్టం కావచ్చు. ఇది ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. చాలా బ్యాంకులు మీ గృహ రుణానికి ముందస్తు చెల్లింపు చేసే అవకాశాన్ని మీకు అందిస్తాయి. మీరు ప్రారంభంలో మంచి మొత్తాన్ని చెల్లిస్తే మీ రుణం తగ్గుతుంది. మీ ఈఎంఐ కూడా తక్కువగా ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, వడ్డీ రేటును మాత్రమే కాకుండా, బ్యాంకు విధించే ఇతర ఛార్జీలను కూడా గుర్తుంచుకోండి. మీరు రుణాన్ని ముందుగానే చెల్లించాలనుకుంటే, తర్వాత ఊహించని ఖర్చులను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా జరిమానాల గురించి తెలుసుకోండి. కొన్ని బ్యాంకులు గృహ రుణాలతో పాటు బీమా పథకాలను కూడా అందిస్తాయి. ఇవి రుణం తిరిగి చెల్లించే సమయంలో ఏవైనా ఊహించని సంఘటనల నుండి రక్షణ కల్పిస్తాయి. కానీ బీమా నిబంధనలు, ఛార్జీలను తెలుసుకోవడం ముఖ్యం. గృహ రుణం తీసుకునేటప్పుడు, మీ ఆరోగ్యం, పిల్లల చదువు లేదా ఇతర అవసరాలకు తగినంత డబ్బు మీ వద్ద ఉందని నిర్ధారించుకోండి.




# చివరి వన్డేలో 2 కీలక మార్పులతో బరిలోకి..

ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగే 3 మ్యాచ్‌ల సిరీస్‌లోని చివరి వన్డే ఫిబ్రవరి 12, 2025న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. భారత జట్టు సిరీస్‌ను గెలుచుకుంది. వరుసగా రెండు మ్యాచ్‌లను గెలిచింది. ఫిబ్రవరి 9న కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. ఇప్పుడు, టీం ఇండియా వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని కోరుకుంటోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ బ్యాడ్ ఫాంకు ముగింపు పలకాలని కూడా భారత జట్టు భావిస్తోంది. బ్యాటింగ్‌లో కీలక పాత్ర పోషించే కోహ్లీ పరుగులు సాధిస్తే, అది ఆతిథ్య జట్టు ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంతో అనుకూలంగా ఉంటుంది. తొలి రెండు వన్డేల్లో భారత్ 4 వికెట్ల తేడాతో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది, కానీ, రోహిత్ శర్మ సేన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో ఘోర పరాజయాన్ని చవిచూసిన నరేంద్ర మోడీ స్టేడియంలో విజయం సాధించేందుకు బరిలోకి దిగనుంది. ఈ వన్డేతో ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్, ఇంగ్లాండ్ జట్ల సన్నాహాలకు తెర పడనుంది. ఎనిమిది జట్లు పోటీ పడనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో ప్రారంభమవుతుంది. హైబ్రిడ్ హోస్టింగ్ మోడల్ ప్రకారం ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. మూడో వన్డే కోసం భారత జట్టు తన ప్లేయింగ్ ఎలెవన్‌లో రెండు మార్పులు చేయవచ్చు అని తెలుస్తోంది. కేఎల్ రాహుల్ స్థానంలో రిషబ్ పంత్‌ను, వరుణ్ చక్రవర్తి స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ప్రయత్నించవచ్చు. భారత్ తరపున రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నారు. విరాట్ కోహ్లీ జట్టులో ముఖ్యమైన బ్యాట్స్‌మన్. స్పిన్ బౌలింగ్‌కు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ నాయకత్వం వహిస్తుండగా, ఫాస్ట్ బౌలింగ్‌కు హర్షిత్ రాణా, మహ్మద్ షమీ నాయకత్వం వహిస్తారు. మరోవైపు, ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ ఇంగ్లాండ్ తరపున ఓపెనర్లుగా అడుగుపెట్టవచ్చు. బ్యాటింగ్ లైనప్‌లో జో రూట్ కీలక పాత్ర పోషిస్తాడు. ఆదిల్ రషీద్ స్పిన్ బౌలింగ్ దాడికి నాయకత్వం వహిస్తుండగా, సాకిబ్ మహమూద్, గస్ అట్కిన్సన్ ఫాస్ట్ బౌలింగ్ దాడికి నాయకత్వం వహిస్తారు.

## రోహిత్ భుజాలపై 8 ఏళ్ల కోహ్లీ ప్రతీకారం?

మూడోసారి టైటిల్ గెలుచుకోవాలనే ఉద్దేశ్యంతో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఈ ఐసీసీ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సన్నాహాలు పూర్తి చేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌తో తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో భారత జట్టు మరోసారి 2002, 2013 నాటి చరిత్రను పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇది 9వ ఛాంపియన్స్ ట్రోఫీ. ఈ టోర్నమెంట్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. చివరి ఎడిషన్ 2017 సంవత్సరంలో నిర్వహించారు. ఆ ఏడాది పాకిస్తాన్ జట్టు టీమిండియా కలలను చెదరగొట్టి టైటిల్ గెలుచుకుంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో రెండోసారి రన్నరప్‌గా నిలిచిన బాధను టీమిండియా ఎదుర్కోవాల్సి వచ్చింది. గత 8 ఎడిషన్లలో భారత జట్టు ప్రయాణం గురించి మాట్లాడితే, రెండు టైటిళ్లను గెలుచురెగా, రెండుసార్లు రన్నరప్‌గా నిలిచింది.1998లో జరిగిన తొలి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ వెస్టిండీస్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మొదటి ఎడిషన్‌లో భారత జట్టు మూడవ స్థానంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాను 44 పరుగుల తేడాతో ఓడించింది. 2000 సంవత్సరంలో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో న్యూజిలాండ్ ఆరు వికెట్ల తేడాతో ఓడించడంతో టైటిల్ గెలవాలనే భారత కల చెదిరిపోయింది. ఆ ఎడిషన్‌లో, భారత జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాను 20 పరుగుల తేడాతో, సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 95 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ, భారత జట్టు ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.







## అహ్మదాబాద్‌లో రోహిత్ సరికొత్త రికార్డ్..

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఆదివారం కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ 90 బంతుల్లో 119 పరుగులు చేశాడు. కెప్టెన్‌గా తన 50వ వన్డేలో రోహిత్ 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదడంతో భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 305 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐసీసీ ట్రోఫీని గెలుచుకున్న ముగ్గురు భారత కెప్టెన్లలో ఒకరైన 37 ఏళ్ల కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ, చివరి వన్డేలో కూడా భారీ స్కోర్ చేయాలని అంతా భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ 13 పరుగులు చేస్తే, వన్డేల్లో 11,000 పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. రోహిత్ జూన్ 23, 2007న బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 267 వన్డేల్లో 10,987 పరుగులు చేశాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. కోహ్లీ తన 230వ వన్డేలో 222వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించగా, రోహిత్ ఇప్పటివరకు 259 ఇన్నింగ్స్‌లు ఆడాడు. మూడో వన్డేలోనూ రోహిత్ సెంచరీ సాధిస్తే, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ తర్వాత 50 అంతర్జాతీయ సెంచరీలు సాధించిన మూడో భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచే అవకాశం ఉంటుంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 664 మ్యాచ్‌ల్లో 100 సెంచరీలు సాధించగా, కోహ్లీ ఇప్పటివరకు 544 మ్యాచ్‌ల్లో 81 సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్, వన్డే క్రికెట్‌లో క్రిస్ గేల్ 331 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు. అతను అహ్మదాబాద్‌లో కనీసం 14 సిక్సర్లు కొడితే, వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్ అవుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్, లెజెండరీ ఆల్ రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. తన 19 ఏళ్ల వన్డే కెరీర్‌లో 398 మ్యాచ్‌ల్లో అఫ్రిది 351 సిక్సర్లు బాదాడు.

## క్రికెటర్లు వాళ్లను తీసుకెళ్లడం తప్పుకాదు:



ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు ఘోర ఓటమిని చవి చేసిన విషయం తెలిసిందే. దీంతో బిసిసిఐ కీలక ప్రకటన జారీ చేసింది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులకు పరిమితులు విధిస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకోవడంతో కొందరు మాజీ ఆటగాళ్లు విమర్శలు చేయగా మరికొందరు సమర్థించారు. దేశవాళీ క్రికెట్‌లో బిసిసిఐ కఠిన నిర్ణయాలు తీసుకోవడము మంచిదేనని టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తెలిపారు. టీమిండియా టాప్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 12 సంవత్సరాల తరువాత వారు రంజీ ట్రోఫీ ఆడుతున్నారని, అది సరైన విషయం కాదన్నారు. ఇటీవల ఫామ్ సరిగా లేకపోవడంతో ఆడారనడం సరికాదన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించనా, రాణించకపోయినా దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేశారు. డొమిస్టిక్ క్రికెట్ విషయంలో బిసిసిఐ కఠినంగా వ్యవహరిస్తే బాగుంటుందని సలహా ఇచ్చాడు. క్రికెటర్లు కుటుంబ సభ్యులతో వెళ్తే ఆటపై ప్రభావం చూపుతుందనే వాదన సరైంది కాదన్నారు. భార్యలను పర్యటనలకు తీసుకెళ్లడంలో తప్పు లేదని, కానీ పరిమితమైన సమయం ఇవ్వాలని వివరించాడు. నెల రోజుల టూర్ ఉంటే 20 రోజులు కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వకపోవడంతో సహచర క్రికెటర్లతో కలిసి విలువైన సమయాన్ని గడుపుతారని పేర్కొన్నారు. జట్టు సభ్యులతో కలిసి ప్రయాణం చేయడం వలన ఆటపై మంచి ప్రభావం పడుతుందన్నారు. క్రికెట్ అనేది వ్యక్తిగతమైన క్రీడ కాదని కపిల్ తెలియజేశారు.

# బుమ్రా ఫిట్‌గా ఉన్నా..

### ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించిన బీసీసీఐ..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు, టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా వన్డే టీం ఇండియా నుంచి తప్పుకున్నాడు. బుమ్రా స్థానంలో టీమిండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు, బుమ్రాను జట్టులోకి తీసుకున్న తర్వాత, అతను వైద్యపరంగా పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని మీడియా నివేదికలు వెలువడిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ, టీం ఇండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఎటువంటి రిస్క్ తీసుకోకుండా, ఈ బౌలర్‌ను రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు దూరంగా ఉంచారు. నిజానికి, ఆస్ట్రేలియా పర్యటనలో చివరి సిడ్నీ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రాకు వెన్నునొప్పి వచ్చింది. ఆ తర్వాత, అతను స్కాన్ కోసం ఆసుపత్రికి వెళ్లాడు. ఆ మ్యాచ్‌లో మళ్లీ బౌలింగ్ చేయలేకపోయాడు. అప్పటి నుంచి, బుమ్రా ఆటకు దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో తన పునరావాసాన్ని కూడా పూర్తి చేసుకున్నాడు. బీసీసీఐ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు. కండిషనింగ్ కోచ్ రజనీకాంత్, ఫిజియో తులసి మార్గదర్శకత్వంలో పునరావాసం పూర్తి చేసుకున్నాడు. అయితే, అతని స్కాన్



నివేదిక కూడా సరైనదే. కానీ ఎన్‌సీఏ అధిపతి నితిన్ పటేల్ బుమ్రాపై తుది నిర్ణయాన్ని అజిత్ అగార్కర్‌కు వదిలేశాడు. ఎన్‌సీఏ చీఫ్ నితిన్ పటేల్ పంపిన నివేదికలో బుమ్రా తన పునరావాసం పూర్తి చేశాడని, స్కాన్ నివేదిక బాగానే ఉందని స్పష్టం చేశాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. కానీ, టోర్నమెంట్ ప్రారంభమయ్యే సమయానికి అతను బౌలింగ్ చేయడానికి ఫిట్‌గా ఉంటాడో లేదో తేల్చలేకపోయాడు. ఈ కారణంగానే సెలెక్టర్లు ఎటువంటి రిస్క్ తీసుకోలేదు. అహ్మదాబాద్‌లో సెలెక్టర్ అజిత్ అగార్కర్, గౌతమ్ గంభీర్, రోహిత్ శర్మల మధ్య సమావేశం జరిగింది. దీనిలో జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా గురించి చాలా సేపు చర్చ జరిగింది. చివరికి ఎవరూ బుమ్రాతో రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడలేదు. దీని కారణంగా అతను ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో యువ బౌలర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# హ్యాట్రిక్‌పై కన్నేసిన బ్యూటీ



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. స్టార్ హీ రోలందరూ ఆమెతో సినిమా చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక ఇటీవల 'పుష్ప 2' మూవీతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకుంది ఈ బ్యూటీ. గత ఏడాది 'యానిమల్' మూవీలో రణ్‌బీర్ కపూర్ సరసన హీరోయిన్‌గా రష్మిక నటించగా, ఆ మూవీ కూడా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఇలా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర బ్యాక్ టు బ్యాక్ రెండు బ్లాక్‌బస్టర్స్ అందుకున్న రష్మిక, ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ హీరోగా తెరకెక్కిన హిస్టారికల్ చిత్రం 'ఛావా' ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో నటిస్తుండగా, రష్మిక మహారాణి యేసు భాయి పాత్రలో నటిస్తోంది. ఈ సినిమాపై బాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి. దీంతో ఈ సినిమాతో రష్మిక ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెనాలి రామకృష్ణగా నాగచైతన్య..?



శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల

మన్ననలు అందుకున్నారు. తండేల్ తో బ్లాక్ బస్టర్ కొట్టిన నాగ చైతన్య త్వరలో తెనాలి రామకృష్ణగా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. దివంగత అక్కినేని నాగేశ్వరరావు పోషించిన పాత్రల్లో తెనాలి రామకృష్ణ చాలా ముఖ్యమైనది. శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. రామలింగడు ఎలా ఉంటాడో అనేది పుస్తకాల కంటే ఎక్కువగా ఏఎన్ఆర్ రూపంలోనే ప్రేక్షకుల మనసుల్లో ముద్రపడ్డాడు. అప్పటి నుంచి ఈ పాత్రను మరొకరు పూర్తి స్థాయిలో పోషించలేకపోయారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ కథ మరోసారి తెరపై రాబోతుందన్న వార్త సినీ అభిమానులను ఆశ్చర్యపరిచింది. తండేల్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. త్వరలో ఓ చారిత్రాత్మక చిత్రం తెరకెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే మొదలైందని, ఇప్పటి ప్రేక్షకులకు తెనాలి రామకృష్ణ కథను ఎలా చెప్పాలనే దానిపై ప్రత్యేకంగా పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన బ్యానర్, బడ్జెట్ వంటి వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, నాగచైతన్య తెనాలి రామకృష్ణగా కనిపించనున్నాడా? అన్న ప్రశ్న ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. నాగార్జునకు అన్నమయ్య, శ్రీరామదాసు, షిరిడి సాయి వంటి బయోపిక్‌లతో మంచి గుర్తింపు వచ్చినట్టు, నాగచైతన్యకు ఈ సినిమా కెరీర్‌లో ఓ క్లాసిక్‌గా మిగిలిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గణితంలో నేను చాలా వీక్



బాలీవుడ్ ప్రముఖ నటి దీపికా పదుకొణే 'పరీక్షా పే చర్చ' కా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులతో తన స్కూలు జీవితాన్ని పంచుకున్నారు. అంతేకాక ఆమె 'మెంటల్ హెల్త్'కు సంబంధించిన విషయాలను వారితో పంచుకున్నారు. చిన్నప్పుడు తాను చాలా అల్లరి పిల్లనని పేర్కొన్నారు. ఒ క సోఫా మీది నుంచి మరొక సోఫా మీదకు గెంతుతుండే దానిని తెలిపారు.అప్పుడప్పుడు చాలా టెన్షన్‌కు గురయ్యేదానినని అన్నారు. తాను గణితంలో చాలా వీక్ అని పేర్కొన్నారు. నేటికీ తాను గణితంలో వీక్ అని పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పుస్తకం 'ఎగ్జామ్ వారియర్స్'(2018)లో రాసిన 'అణచివేతను వ్యక్తీకరించండి' (ఎక్స్‌ప్రెషన్ ఓవర్ సప్రెషన్)ను దీపికా పదుకొణే మె చ్చుకున్నారు.'కనుక మీరు ఎల్లప్పుడూ మీ స్నేహితులు, కుటుంబం, తల్లిదండ్రులు, టీచర్లతో మిమ్మల్ని మీరు వ్యక్తపరుచుకోండి' అని దీపి కా తెలిపారు. 'ఈ అవకాశాన్ని, వేదికను కల్పించిన ప్రధానికి నా కృతజ్ఞతలు. మీరు ఎగ్జామ్ వారియర్స్‌గా మారండి, వర్రీయర్స్‌గా కాదు. మీకంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. అంతేకాదు కావల్సిన విశ్రాంతి కూడా తీసుకోమని కోరుతున్నాను' అని దీపికా తన భావా లు పంచుకున్నారు. ఇదిలావుండగా ప్రధాని నరేంద్ర మోడీ ఆమె అభిప్రాయాలను ప్రశంసించారు. అంతేకాదు తన విద్యార్థి జీవితాన్ని చర్చిస్తున్న దీపికా పదుకొణే క్లిప్‌ను కూడా ప్రధాని తన అధికారిక 'ఎక్స్' పేజీలో షేర్ చేశారు. కాగా దీపికా పదుకొణే కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రధాని మోడీని మెచ్చుకున్నారు. "పరీక్ష పే చర్చ' తాజా ఎపిసోడ్ నేడు(ఫిబ్రవరి 12న) ప్రసారం కాబోతున్నది.

# టైటిల్ అదేనా..? రాజమౌళి ఫిక్స్ చేశాడా..?



సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కలయికలో ఓ భారీ మూవీ తెరకెక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చిన దగ్గరి నుండి అభిమానుల్లో , సినీ లవర్స్ లలో అంచనాలు తారాస్థాయికి వెళ్లాయి. మామూలుగానే రాజమౌళి సినిమా అంటేనే అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయి..అలాంటిది సూపర్ స్టార్ మహేష్ తో సినిమా చేస్తున్నాడంటే..ఇక ఆ అంచనాలకు అడ్డు అనేది ఉండదు. ప్రతిదీ ఓ సంచలనమే..ప్రస్తుతం ఈ చిత్రానికి సంబదించిన టైటిల్స్ ఇవే అంటూ రెండు టైటిల్స్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. వాటిలో 'గరుడ' 'మహారాజ్' అనే టైటిల్స్ ను ఫిక్స్ చేసినట్లు చెపుతున్నారు. అయితే రాజమౌళి ఇందులో 'మహారాజ్' అనే టైటిల్ పై ఆసక్తిని చూపిస్తున్నట్టు వినికిడి. ఈ సినిమా స్టోరీకి సరిగ్గా సెట్ అవుతుందని ఆయన భావిస్తున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ మూవీకి సంబంధించిన పలు కీలక సన్నివేశాలను షూట్ చేసారు. త్వరలోనే ఈ మూవీ సెకండ్ షెడ్యూల్ మొదలు కానుంది. కాగా ఈ సినిమా కథాంశం బ్రిటిష్ – దక్షిణాఫ్రికా నవల రచయిత విల్బర్ ఎడిసన్ స్మిత్ రచనల నుంచి ప్రేరణ పొందిందని టాక్ అలాగే స్టోరీ మొత్తం ఆఫ్రికా అడవులలో ఉంటుందని తెలుస్తుంది.